ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.06.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ముందు - ఢిల్లీలో వివిధ పార్టీల మధ్య చర్చలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి.
2. లోక్ సభ ఎన్నికల తర్వాత కొత్త లోక్ సభ సభ్యుల పేర్ల జాబితాను - ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి సమర్పించారు.
3. వేసవి కాలంలో ఆసుపత్రులలో మంటలను నివారించడానికి, హీట్ వేవ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు చేపట్టే చర్యలపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ - రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో  సమీక్షించింది.
4. ICC పురుషుల T20 ప్రపంచ కప్‌లో, నిన్న డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో మాజీ ఛాంపియన్ పాకిస్థాన్‌ను సూపర్ ఓవర్‌లో ఐదు పరుగుల తేడాతో అమెరికా ఓడించింది.

---------

## new government at the Centre

కేంద్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ముందు - న్యూఢిల్లీలో వివిధ పార్టీల మధ్య ఉత్కంఠభరిత చర్చలు జరుగుతున్నాయి. ఎన్డీయే - ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో దేశ రాజధాని ఢిల్లీలో ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. బిజెపి,

తెలుగుదేశం పార్టీ, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), శివసేన షిండే వర్గం, జనతాదళ్ (సెక్యులర్), ఎన్‌డిఎలోని ఇతర భాగస్వామ్య పార్టీలకు కొత్తగా ఎన్నికైన పార్లమెంటు సభ్యులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. మరోవైపు బీజేపీ, జేడీ(యూ) నేతలు ఢిల్లీలో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కేబినెట్ ఏర్పాటుపై ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపే బాధ్యతను బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు అప్పగించారు. నిన్న, నడ్డా సీనియర్ బిజెపి నాయకులు, కేంద్ర మంత్రులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. పలువురు జెడి(యు) నేతలు కూడా పార్టీ అధ్యక్షుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో కలిశారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ముందు జేడీయూ పార్లమెంటరీ పార్టీ సమావేశం కూడా ఈరోజు జరగనుంది. కూటమి నేతగా ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఎంపిక చేశారు.

- ఎన్ ఎస్ డి

**EC PRESIDENT**

18వ లోక్‌సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల తర్వాత ఎన్నికల సంఘం జారీ చేసిన లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల పేర్లతో కూడిన నోటిఫికేషన్ కాపీని - ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధుతో కలిసి నిన్న సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి సమర్పించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి అభినందించారు. పోలింగ్ నిర్వహణ, పర్యవేక్షణలో అత్యంత శ్రద్ధగా పాల్గొన్న ఎన్నికల సంఘం, సంబంధిత అధికారులు, సిబ్బంది, ఇతర ప్రభుత్వ అధికారులు, పోలీసు, భద్రతా సిబ్బంది కృషిని రాష్ట్రపతి ప్రశంసించారు. ఇంత పెద్ద సంఖ్యలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న కోట్లాదిమంది ఓటర్లను ద్రౌపదీ ముర్ము అభినందించారు.

- ఎన్ ఎస్ డి

**EVE REV NADDA- MEETING**

కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్.డీ.ఏ కూటమి సన్నద్ధం అవుతుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా నిన్న న్యూఢిల్లీలో తన నివాసంలో కేంద్ర మంత్రులు, పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, పీయూష్ గోయల్, ప్రహ్లాద్ జోషి, మన్సుఖ్ మాండవీయ, అశ్వని వైష్ణవ్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, పార్టీ నేతలు వినోద్ తవ్డే తదితరులు హాజరయ్యారు. కాగా, ఢిల్లీలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నివాసంలో పలువురు జెడీయూ నాయకులు సమావేశం అయ్యారు. నరేంద్రమోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్న మరుసటిరోజు ఈ సమావేశం జరిగింది.

(NSD)

**REV. LOK SABHA SECRETARIAT-18TH LOK SABHA**

లోక్ సభకు ఎన్నికైన అనేకమంది సభ్యులు న్యూఢిల్లీ చేరుకుంటున్నారు. 18వ లోక్ సభ సభ్యులుగా వారికి లోక్ సభ సచివాలయం స్వాగతం పలుకుతుంది. ఇందుకోసం అనేక ఏర్పాట్లు చేసినట్లు లోక్ సభ సభ్యుల పేర్ల నమోదు సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేసిన్నట్లు సచివాలయం తెలిపింది. సమయాన్ని ఆదా చేసేందుకు కాగిత రహిత డిజిటల్ ప్రక్రియ ద్వారా కొత్త సభ్యులు ఇండిగ్రేటెడ్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చునని తెలిపింది. ఇదే సమయంలో కొత్త సభ్యుల ఎస్.బీ.ఐ బ్యాంకు ఖాతా తెరవడానికి, పర్మినెంట్ ఐడీ కార్డు జారీ చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యపథకం సీజీహెచ్.ఎస్ కార్డు జారీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి ఈ నెల 14వ తేది సాయంత్రం 8 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. విమానాశ్రయంలో కొత్త సభ్యులకు మార్గనిర్దేశం చేసేందుకు గైడ్ పోస్టులు ఏర్పాటు చేశారు. వెస్టర్న్ కోర్ట్ అనెగ్జరీలో, హాస్టల్, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల భవనాలలో అతిథి గృహాలలో వసతిని ఏర్పాటు చేశారు.

## EC MODEL CODE OF CONDUCT

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఎన్నికల సంఘం నిన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎత్తివేసింది. మార్చి 16న లోక్‌సభ ఎన్నికల ప్రకటనతో ఈ నియమావళి అమల్లోకి వచ్చింది. ఇదిలాఉండగా పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాల నుండి శాసనమండలికి ద్వైవార్షిక, ఉప ఎన్నికల కారణంగా - కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణాలోని పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఇప్పటికీ అమలులో ఉంది.

- ఎస్ ఎస్ డి

## LOK SABHA – STATUES

పార్లమెంట్ భవన సముదాయంలోని ప్రేరణ స్థల్‌ను లోక్‌సభ సచివాలయం అభివృద్ధి చేస్తుంది. దేశంలోని గొప్ప నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలన్నింటినీ ఇందులో ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఈ విగ్రహాలను కాంప్లెక్స్ లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. పార్లమెంటు సముదాయానికి వచ్చే సందర్శకులు ఈ నాయకుల విగ్రహాలను సులభంగా చూసేందుకు, వారి జీవితాలు, బోధనల నుండి స్ఫూర్తి పొందే విధంగా ఈ ప్రేరణ స్థల్ ను అభివృద్ధి చేస్తున్నారు.

- ఎస్ ఎస్ డి

# Heat wave

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ - రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో వేడి గాలులపై సంసిద్ధత, వేసవి కాలంలో ఆసుపత్రులలో మంటలను నివారించడానికి చేపట్టే చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించింది. ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ - డాక్టర్ అతుల్ గోయెల్ నిర్వహించిన ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా వివిధ ఆరోగ్య సంరక్షణ, సౌకర్యాల కోసం అవలంబిస్తున్న అగ్ని, విద్యుత్, భద్రతా చర్యల గురించి కూడా చర్చించారు. ఈ సమావేశంలో,

అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఉన్నత స్థాయి అధికారులు పరిస్థితిని క్షణ్ణంగా పర్యవేక్షిస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి.

- ఎన్ ఎస్ డి

## NT.WORLD CUP CRICKET

ICC పురుషుల T20 ప్రపంచ కప్‌లో, నిన్న అమెరికా, డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియంలో జరిగిన టైగా ముగిసిన మ్యాచ్ లో మాజీ ఛాంపియన్ పాకిస్థాన్‌ను సూపర్ ఓవర్‌లో ఐదు పరుగుల తేడాతో ఓడించింది. తొలుత ఫీల్డింగ్ ఎంచుకున్న అమెరికా - పాకిస్థాన్‌ను 7 వికెట్ల నష్టానికి 159 పరుగులకు నిలువరించింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన అమెరికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి స్కోరును సమం చేసింది. సూపర్ ఓవర్‌లో అమెరికా 1 వికెట్ నష్టానికి 18 పరుగులు చేయగా, పాకిస్థాన్ ఒక్క వికెట్ నష్టానికి 13 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంతకుముందు పాకిస్థాన్ తరఫున బాబర్ అజామ్ 44 పరుగులు చేయగా, అమెరికా తరఫున మోనాంక్ పటేల్ 50 పరుగులు చేశాడు. ఆతిథ్య జట్టులో నోస్తుష్ కెంజిగే 3 వికెట్లు తీశాడు. మోనాంక్ పటేల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. టోర్నమెంట్‌లో కెనడాపై విజయంతో ప్రారంభించిన తర్వాత గ్రూప్ Aలో అమెరికాకు ఇది రెండవ విజయం. పాకిస్థాన్ తన తొలి మ్యాచ్‌లో ఓడిపోయి, చిరకాల ప్రత్యర్థి భారత్‌తో ఆదివారం న్యూయార్క్ లో తలపడుతుంది.

**EC PRESIDENT**

Chief Election Commissioner Rajeev Kumar, accompanied by Election Commissioners Gyanesh Kumar and Dr. Sukhbir Singh Sandhu met President Droupadi Murmu at Rashtrapati Bhawan this evening. They submitted a copy of the Notification issued by the Election Commission, which contains the names of the Members elected to the Lok Sabha following the General Elections to the 18th Lok Sabha, to the President.

President Murmu congratulated the Chief Election Commissioner and the Election Commissioners on the successful completion of the electoral process. On behalf of the

entire country, she appreciated the efforts of the Election Commission, its officials and members of staff, other public officials who were involved in management and superintendence of the campaign and polling, and police and security personnel for working tirelessly and diligently to uphold the sanctity of the people's ballot and successfully completing a free and fair election. President Murmu commended hundreds of millions of voters, who participated in the election process in such large numbers. She noted that this was entirely in keeping with our Constitution and India's deep and unshakable democratic traditions.

**EC MODEL CODE OF CONDUCT**

Election Commission today lifted the Model Code of Conduct (MCC) following the announcement of results of Lok Sabha polls. The Model Code of Conduct had come into force on 16th of March with the announcement of Lok Sabha polls. However, Model Code of Conduct is still in force in Graduates' and Teachers' Constituencies of Karnataka, Maharashtra and Telangana due to biennial/bye elections to Legislative Council from Graduates' and Teachers' Constituencies.

**PM UKRAINE ARMENIA**

Prime Minister Narendra Modi today spoke with President of Ukraine Volodymyr Zelenskyy and thanked him for his wishes on the historic victory of the NDA Government in the general elections. In a social media post, Mr Modi said they reaffirmed the mutual desire to further strengthen the extensive partnership between India and Ukraine. Prime Minister also thanked his Armenian counterpart Nikol Pashinyan for his call and greetings. He said he looks forward to working together to enhance mutually beneficial ties between India and Armenia.

**LOK SABHA - STATUES**

Lok Sabha Secretariat is developing Prerana Sthal in the Parliament house Complex and all the statues of great leaders and freedom fighters of the country are being installed in this. Earlier, these statues were installed at different parts of the Complex. It said, this Prerana Sthal is being developed in such a way that the visitors coming to visit the Parliament complex could easily see the statues of these great leaders and take inspiration from their lives and philosophy. The Lok Sabha Secretariat said, due to location at different places in the Parliament Complex, visitors were not able to view these statues conveniently. In this Prerana Sthal, arrangements are also being made to

provide detailed information to the visitors through modern technology regarding the lives and contributions of these great freedom fighters. The visitors can also pay their tributes to great leaders at this place of reverence.

**NT.WORLD CUP CRICKET**

In ICC Men's T20 World Cup, hosts United States defeated former champions Pakistan by five runs in a Super Over after their encounter ended in a tie at Grand Prairie Stadium in Dallas, US today. Electing to field first, newcomers USA restricted Pakistan to 159 for 7 and then matched the score with loss of 3 wickets in stipulated 20 overs. In the Super Over, USA scored 18 for loss of 1 wicket and Pakistan could manage only 13 runs for one.

Earlier, Babar Azam scored 44 for Pakistan while Monank Patel contributed 50 runs for USA. Nosthush Kenjige picked up 3 wickets for the hosts. Monank Patel was adjudged player of the match.

This is the USA's second victory in Group A after they started with a win against Canada in the tournament. Pakistan lost their first match and will take on arch-rivals India on Sunday in New York.

## Formation of the new government

Hectic parleys are underway in New Delhi ahead of the formation of the new government at the Centre. As the National Democratic Alliance gears up to form the government, an NDA Parliamentary Party meeting will be held in the National Capital today. Newly elected Members of Parliament of the BJP, Telugu Desam Party, Janata Dal (United), Lok Janshakti Party (Ram Vilas), Shiv Sena (Shinde Faction), Janata Dal (Secular) and other constituent parties of NDA will attend the meeting. Meanwhile, leaders of the BJP and JD(U) are holding separate meetings in Delhi .

BJP President J P Nadda and Union Minister Rajnath Singh have been given the responsibility to hold discussions with NDA partners over the cabinet formation. Yesterday, Mr Nadda held a long meeting with senior BJP leaders and Union Ministers. Several JD(U) leaders also met party president and Bihar Chief Minister Nitish Kumar at his residence in New Delhi. JD(U) Parliamentary party meeting is also scheduled to be held today ahead of the NDA parliamentary party meeting. Prime Minister Narendra Modi has already been chosen as the alliance leader.

<><><>

The Union Health Ministry held a review meeting with States and Union Territories on preparedness on heatwave and measures to prevent hospital fires during summer months. The meeting, held virtually by Directorate General of Health Services, Dr Atul Goel, also discussed fire and electrical safety measures adopted by various health care facilities across the country. During the meeting, it was informed that the high-level officials of all States and Union Territories are monitoring the situation stringently.

<><><>

**EVE REV NADDA- MEETING**

As the National Democratic Alliance (NDA) gears up to form the government**,** BJP President J P Nadda **today held a meeting** with Union Ministers and senior party leaders in New Delhi. Union Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, Union Ministers Piyush Goyal, Pralhad Joshi, Mansukh Mandaviya and Ashwini Vaishnaw, BJP National General Secretary Tarun Chugh, party leader Vinod Tawde and other senior **leaders attended the meeting** at Mr Nadda's residence. Several JD(U) leaders **also had a** meeting with Bihar Chief Minister Nitish Kumar's residence in the national capital. The meetings **came** a day after NDA leaders unanimously chose Narendra Modi as their leader. Tomorrow, the NDA Parliamentary Party meeting is scheduled to be held in New Delhi. Newly elected MPs of BJP, TDP, JDU, LJP (R), Shiv Sena (Shinde Faction), JD(S) and other constituent parties of NDA are expected to attend the meeting. Yesterday, during the NDA meeting, a resolution was passed mentioning that India has witnessed all round development in every field under the leadership of Mr. Modi. The resolution also stated that the people of the country have elected a strong leadership with an absolute majority for the third consecutive term after six decades.